






చలనచిత్ర

# నిర్మాత

'సాయిరామ్‌రాజు' (వి.వి. రాజు)










# నిర్మాత

**FILM PRODUCER**

(చలనచిత్ర నిర్మాణ విధానము)

రచన
**'సాయిరామ్‌రాజు'**
***(V. V. Raju)***

**CHALANA CHITRA NIRMAATA**
(Film Producer)
By **SAIRAM RAJU** (V.V. Raju)

ప్రథమ ముద్రణ : మార్చి, 2007
ప్రతులు : 1000
ద్వితీయ ముద్రణ : మార్చి, 2009
ప్రతులు : 1000

© సర్వహక్కులూ రచయితవి.

వెల : రూ. 70/-

ప్రచురణ :
**కళాకేంద్ర పబ్లిషర్స్**
8-3-225/బి/159
జైభవాని నగర్, యూసుఫ్‌గూడ
హైదరాబాద్ - 500 045.
సెల్ : **98491 99437**, 98667 10060
ఇ-మెయిల్ : vvraju@rediffmail.com

డిటిపి : బదరీనాథ్

ముద్రణ :
**శ్రీవెన్ టెక్నో మీడియా**
మల్కాజిగిరి
హైదరాబాద్ 500 047.

# నా మనవి

సినీపరిశ్రమ అనేది నిర్మాతతోనే మొదలయ్యింది. గ్రిఫిత్‌గాని, ఫాల్కేగానీ, రఘుపతి వెంకయ్యగానీ, హెచ్.యం.రెడ్డిగానీ – ఎవరైనా సినిమా తియ్యాలని ఆలోచన వచ్చినపుడు వాళ్ళే పెట్టుబడిపెట్టి కెమెరా, ఫిల్మ్ కొని, నిర్మాణ మెళుకువలు నేర్చుకొని, స్వయంగా దర్శకత్వం వహించి చిత్రాలు నిర్మించారు. ఒకరకంగా నిర్మాతలే తొలి దర్శకులు అనికూడా అనవచ్చు.

మనదేశం ప్రపంచంలోనే అత్యధికంగా చలనచిత్రాలు నిర్మించే దేశం. మన రాష్ట్రం భారతదేశంలోనే అత్యధికంగా చిత్రాలు నిర్మించే రాష్ట్రం.

**చిత్ర పరిశ్రమలో నటీనటులకు గానీ, సాంకేతిక నిపుణులకు గానీ, రచయితలకు గానీ కొరతలేదు. నిర్మాతలే అవసరం. నిర్మాత వుంటేనే పరిశ్రమకు మనుగడ.**

అయితే ఈరోజు చిత్రనిర్మాతలుగా ఎందరో అనుభవం లేనివాళ్ళు, అవగాహన లేనివాళ్ళు ఈ పరిశ్రమకు వస్తున్నారు. వాళ్ళకు సినిమా నిర్మాణం గురించి కనీస పరిజ్ఞానం వుండడం ఎంతో అవసరం. అదే ఈపుస్తకం ముఖ్యోద్దేశం. ఇందులో పొందుపరిచిన విషయపరిజ్ఞానంతో మరిన్ని విషయాల్ని స్వానుభవంతో తెలుసు కుంటారని భావిస్తాను.

**- రచయిత**

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | | **పేజి నెం.** |
| 1. పెద్దల ఆశీస్సులు | ... | 5 |
| 2. ముందుమాట | ... | 8 |
| 3. నాటి మేటి నిర్మాతలు | ... | 10 |
| 4. నిర్మాత : పరిచయం | ... | 11 |
| 5. ఆదర్శ నిర్మాత | ... | 23 |
| 6. చలనచిత్ర నిర్మాణ విధానం - మెళుకువలు | ... | 27 |
| 7. మొదటి కాపీ | ... | 47 |
| 8. సెన్సార్ | ... | 48 |
| 9. మార్కెటింగ్ | ... | 49 |
| 10. విడుదల | ... | 51 |
| 11. ఇతర అవకాశాలు | ... | 54 |
| 12. బడ్జెట్ / రిటర్న్స్ | ... | 55 |
| 13. బిజినెస్ ఏరియాలు | ... | 57 |
| 14. అవార్డులు - చలనచిత్రోత్సవాలు | ... | 61 |
| 15. బాలల చిత్రాలు | ... | 63 |
| 16. ప్రభుత్వ సహకారం | ... | 66 |
| 17. ఆశ | ... | 69 |
| 18. ప్రముఖుల అభిప్రాయాలు | ... | 70 |

# నాటి మేటి నిర్మాతలు



రఘుపతి వెంకయ్య



డా॥ బి. నాగిరెడ్డి



డా॥ భానుమతీ రామకృష్ణ



బి.ఎన్. రెడ్డి



ఎల్.వి. ప్రసాద్



దుక్కిపాటి మధుసూదనరావు



నందమూరి త్రివిక్రమరావు



బి.విఠలాచార్య



ఎ.వి.యం.చెట్టియార్

చలనచిత్ర

# నిర్మాత

FILM PRODUCER

## పరిచయం

**చ**లనచిత్ర పరిశ్రమలో నిర్మాతదే ప్రథమస్థానం. పరిశ్రమకు ప్రధాన పోషకుడు కూడా అతడే.

సమాజంలో నటులు కావాలనుకునేవాళ్ళు చాలామందే వుంటారు గాని, నిర్మాతలు కావాలని అనుకునేవాళ్ళు మాత్రం కొద్దిమందే. ఎవరూ కూడా ఎంతో కొంత కళాభిమానం లేనిదే నిర్మాత కావాలని అనుకోరు. **రఘుపతి వెంకయ్య** నిర్మించిన **'భీష్మ ప్రతిజ్ఞ'** (1921) మూకీ చిత్రంతో ప్రారంభమై, **హెచ్.యం. రెడ్డి** నిర్మించిన **'భక్త ప్రహ్లాద'** (1931) టాకీ చిత్రం నుంచి ఈనాటికి తెలుగు సినిమా అనేక మలుపులు తిరిగింది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెంది DTS లాంటి అనేక హంగులతో ముందుకు సాగుతోంది.

సినిమా అనేది అత్యంత శక్తివంతమైన సమాచార సాధనమని, ఇది ప్రజలకు ఉపయోగపడాలని **పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ** గారు 1955లోనే భావించారు. సినిమా అనేది రెండువైపులా పదునువున్న కత్తిలాంటిది. దీనివల్ల సమాజంలో మంచీ జరగవచ్చు – చెడూ జరగవచ్చు. కనుక సినిమా నిర్మాతకు, వ్యాపారదృష్టితో పాటు సామాజిక బాధ్యత కూడా వుంటుంది, వుండాలి.

అనేక వ్యాపారాలు ఉండగా చిత్రనిర్మాణం చేపట్టడానికి ఎన్నో కారణాలు వుంటాయి.

అవి -

1. సులభంగా గుర్తింపువచ్చే అవకాశం వుండడం.
2. పేరుతో పాటు లాభాలు కూడా అధికంగా వచ్చే అవకాశం వుండడం.
3. ఇది గ్లామర్ ఫీల్డ్ కావడం.
4. కళాతృష్ణ తీరుతుందని భావించడం.
5. ఈ కళారూపంద్వారా సమాజంలో మార్పు వస్తుందని భావించడం.

ఈ అయిదూ ప్రధాన కారణాలు కాగా

1. నటీనటులతో పరిచయం
2. సాంకేతిక నిపుణులతో పరిచయం
3. రాజకీయ గుర్తింపు
4. ఆఫీస్‌లో గుర్తింపు
5. ఇంట్లో గౌరవం

లాంటి ఇతరేతర కారణాలు అనేకం వుంటాయి.

సాధారణంగా నిర్మాతలుగా సినీరంగానికి వచ్చేవారు ఐదు రకాలుగా వుంటారు.

1. చిత్రనిర్మాణం ఒక వ్యాపారంగా భావించి వచ్చేవారు.
2. కళాభిమానంతో వచ్చేవారు.
3. ప్రత్యేక ప్రయోజనాలకోసం చిత్రాలు నిర్మించేవారు.
4. సులువుగా డబ్బు సంపాదించవచ్చు అని వచ్చేవారు.
5. సినీపరిశ్రమలోని ఇతర విభాగాల నుండి నిర్మాతలుగా మారేవారు.

## 1. చిత్ర నిర్మాణం ఒక వ్యాపారంగా భావించి వచ్చేవారు

సినిమా నిర్మాణమనేది మొదట ఒక వ్యాపారంగానే మొదలైంది. వ్యాపారంగానే సాగింది. కళాదృష్టి, సామాజిక ప్రయోజనం అనేది మధ్యలోనే చోటుచేసుకుంది. క్రీ.శ.1895లో లుమియర్ సోదరులు - ఒక నిమిషం - రెండు నిమిషాలు వ్యవధిగల చలనచిత్రాలను చిన్న ప్రొజెక్టర్ సహాయంతో ప్రదర్శించేవారు. పారిస్ రైల్వేస్టేషన్నుండి జనం బయటికిరావడం వాళ్ళు ప్రదర్శించిన లఘుచిత్రాలలో ఒకటి. అది చూసిన ప్రేక్షకులు ఆనాడు ఆశ్చర్యపడ్డారు - అద్భుతం అన్నారు.

క్రీ.శ. 1896 జులై 7న భారతదేశంలో బొంబాయిలోని వాట్సన్ హోటల్లో తొలిసారిగా లుమియర్ సోదరుల చలనచిత్ర ప్రదర్శన జరిగినపుడు టిక్కెట్టు ఖరీదు ఒక్క రూపాయి వసూలు చేశారట. అంటే కొంచెం స్థితిపరులు మాత్రమే ఆ సినిమాను చూడగలిగా రన్నమాట.

ఆ స్ఫూర్తితోనే 1913లో దాదాసాహెబ్ ఫాల్కే - **'రాజా హరిశ్చంద్ర'** అనే మూకీ చిత్రాన్ని నిర్మించారు. తర్వాత అర్దెషిర్ ఇరానీ అనే నిర్మాత **'అలం ఆరా'** అనే టాకీ నిర్మించారు.

చలనచిత్ర నిర్మాణం ఇతర భారతీయ భాషల్లోకి కూడా తర్వాత విస్తరించింది. ఎందరో కొత్త నిర్మాతలు ఈ రంగంలో ప్రవేశించారు. ఆసక్తితో అనేక అద్భుతమైన చలనచిత్రాలు నిర్మించారు. అలా అలా ఈనాటికి ఈ సినిమా సమాజంమీద ఒక గొప్ప ప్రభావాన్ని చూపే వ్యాపారరంగంగా మారింది.

వ్యాపార దృష్టితో వచ్చే నిర్మాతలు, వాళ్ళు చేస్తున్న మిగతా వ్యాపారాలలో కొన్ని గానీ, మొత్తంగానీ ఒడుదుడుకులలో పడినా లేదా

అంతులేని, అనుకోని లాభాలు వచ్చినా చలనచిత్ర నిర్మాణం గురించి ఆలోచిస్తారు.

వారు అంతకుముందే వ్యాపార అనుభవం ఉన్నవాళ్ళు గనుక చిత్ర పరిశ్రమను గురించి, నిర్మాణ విధానం గురించీ, వ్యాపార అవకాశాల గురించీ క్షుణ్ణంగా స్టడీచేసి ఒక అవగాహన కలిగిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటారు.

అంతేగాక ఎటువంటి సాంకేతిక నిపుణులు, నటీనటులు వుంటే తమ పెట్టుబడి తిరిగి వస్తుందో అంచనా వేసుకొని, అగ్రశ్రేణి తారాగణంతో–సాంకేతిక వర్గంతో అయితేనే బిజినెస్ వెంటనే జరిగి తమ సొమ్ము తిరిగి వస్తుందని భావిస్తారు. కాని ఈ నిర్మాతకు సమస్య ఎక్కడ వస్తుందంటే – కథ సెలక్షన్ విషయంలో. ఈ రోజుల్లో (యువ) దర్శకులలో ఎక్కువమంది తాము సొంతంగా తయారుచేసుకున్న కథలనే చిత్రాలుగా మలచడానికే మొగ్గుచూపుతున్నారు.

అలాగే పెద్ద హీరోలలో ఎక్కువమంది వాళ్ళకు నచ్చిన కథలనే అంగీకరిస్తున్నారు. అందువలన పెద్ద సినిమా తీసే కొత్తనిర్మాతకు తనకు నచ్చిన కథ సెలక్ట్ చేసుకొనే పరిస్థితి, అవకాశంలేదు. కనుక వారు ఈ విషయంలో పూర్తిగా దర్శకుడి మీదగానీ, హీరో మీదగానీ ఆధారపడక తప్పదు. అంతేగాక అసలు ఏ నిర్మాతైనా కథ ఫలానా అని చెప్పగలిగే టేస్ట్ అయినా వుంటేనేగాని ఆ ప్రయత్నమైనా జరగదు. ఇలా భారీ బడ్జెట్‌తో నిర్మించిన చిత్రాలు మరీ అట్టర్‌ఫ్లాప్ అయితే తప్ప నిర్మాతకు పెద్దగా నష్టం రాదు. రిలీజ్‌కు ముందుగానే నిర్మాత ఏరియావారీగా అమ్ముకోవడం వలన తన పెట్టుబడి ముందే రాబట్టుకోవచ్చు. అయితే ఇటువంటి నిర్మాతకు ముందుగా హీరోల, దర్శకుల డేట్స్ దొరకడం కష్టమవుతుంది. దొరికినా అనుకున్న సమయంలోనే చిత్రాన్ని పూర్తి చేయలేకపోతే ఆర్థికంగా అధికభారం

పడే అవకాశం వుంది. అందువల్ల కొనే బయ్యర్‌కూ భారమే, నిర్మాతకూ భారమే అవుతుంది. అందువలన భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించేవారు, అందరి డేట్స్ ముందే నిర్ధారణ చేసుకొని, అనుకున్న సమయానికి షూటింగ్ మరియు పోస్ట్‌ప్రొడక్షన్ పూర్తి చేయగలగాలి. అప్పుడే అనుకున్న ఫలితాలు లభిస్తాయి.

అలాగే చిత్రనిర్మాణం వ్యాపారంగా భావించివచ్చే చిన్న నిర్మాతలు కూడా అందరూ కొత్తవాళ్ళతో చిత్రాన్ని నిర్మిస్తే అమ్ముకోడం చాలా కష్టమౌతుంది. బిజినెస్ కోసమైనా కొందరైనా పేరున్న నటీనటులు, సాంకేతిక నిపుణులు వుంటే మంచిది. చిన్న నిర్మాత అంటే తక్కువ బడ్జెట్‌తో చిత్రాన్ని నిర్మించాలని వచ్చే నిర్మాత అనుకోవచ్చు. ఏ బడ్జెట్ అయినా కథను బట్టే వుంటుంది. కనుక ఈ నిర్మాతలు తమ బడ్జెట్‌కు అనువైన అద్భుతమైన కథను సెలెక్ట్ చేసుకుంటే గాని విజయాన్ని ఆశించలేడు.

ఏది ఏమైనా ఒక నిర్మాత ఒక చిత్రాన్ని తన అభిరుచికి అనుగుణంగా నిర్మిస్తే ఆర్థికపరంగా అటో ఇటో అయినా కూడా, కనీసం తనకు నచ్చిన చిత్రాన్ని నిర్మించాననే తృప్తి అయినా మిగులు తుంది. కేవలం లాభార్జనకోసమే నిర్మిస్తే నష్టం నిర్మాతను బాగా కృంగదీస్తుంది.

గొప్ప వ్యాపారవేత్తలు కూడా సినీ నిర్మాతలుగా రాణించలేక పోవ డానికి కారణం – నిర్మాణంలో వాళ్ళ ఇన్‌వాల్వ్‌మెంట్ లేకపోవడమే.

మిగతా వ్యాపారాలకు, సినీ పరిశ్రమకు కొంత తేడా వుంది. ఇక్కడ జయాపజయాలు అంచనా వేయడం ఎవరివల్లా కాదు. ఇది ఏ వ్యాపార సూత్రాలకూ అందని అద్భుత వ్యాపారం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1680**

* * *